# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 88 | పేజీలు: 4 | వెల: రూ.4/- | బుధవారం 26 నవంబర్ 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## 28 ఏండ్లు దాటితే నో హాస్టల్..

### అడ్మిషన్లను నిరాకరిస్తున్న ఉస్మానియా యూనివర్సిటీ అధికారులు

హైదరాబాద్, నవంబర్ 25 (నమస్తే ఉదయం)

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 25: శతాధిక వసంతాల ఘన చరిత్ర కలిగిన ఉస్మానియా యూనివర్సిటీ (ఓయూ) ప్రతిష్ట అధికారుల అసమంజస నిర్ణయాలతో మసకబారుతున్నది. వందేమాతరం ఉద్యమం మొదలుకుని ఎన్నో సామాజిక ఉద్యమాలు, ప్రాంతీయ ఉద్యమాలకు వేదికగా నిలిచిన ఓయూను నిర్వీర్యం చేసేందుకు కుట్రలు జరుగుతున్నాయి. 28 ఏండ్ల వయసు దాటిన పీజీ విద్యార్థులకు హాస్టల్‌లో అడ్మిషన్లు నిరాకరిస్తుండటమే ఇందుకు తాజా నిదర్శనం. ఈ తుగ్లక్ నిర్ణయాన్ని విద్యార్థి సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నప్పటికీ అధికారులు మాత్రం కాకమ్మ కబుర్లు చెబుతూ దాటవేస్తున్నారు. దీనిపై విద్యార్థుల్లో తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి.



## అయోధ్యలో కాషాయ ధ్వజారోహణ

### 22 అడుగుల కాషాయ జెండా ఆవిష్కరణ

### రామాలయ నిర్మాణ యజ్ఞానికి నేటితో పూర్ణాహుతి

### అయోధ్య రామాలయ ధ్వజారోహణ కార్యక్రమంలో ప్రధాని మోడీ

న్యూఢిల్లీ, నవంబర్ 25 (నమస్తే ఉదయం)

భారతీయ సాంస్కృతిక చైతన్యానికి సాక్షిగా అయోధ్య నిలిచిందని దేశ ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. అయోధ్య రామాలయం శిఖరంపై జెండాను ఎగురవేసిన అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగించారు. జై శ్రీరామ్ నినాదంతో ప్రధాని మోదీ తన ప్రసంగాన్ని ప్రారంభిం చారు. రామభక్తుల సంకల్పం సిద్ధించిందన్నారు. రామాలయ నిర్మాణ యజ్ఞానికి నేడు పూర్ణాహుతి జరిగిందని చెప్పారు. ధర్మ ధ్వజం కేవలం జెండా కాదని..భారత సంస్కృతి పునర్వికాసానికి చిహ్నమని ప్రధాని మోదీ అభివర్ణించారు. సంకల్పం, సఫలతకు ఈ ధ్వజం చిహ్నమని పేర్కొన్నారు. ధర్మ ధ్వజం శ్రీరాముడి సిద్ధాంతాలను ప్రపంచానికి చాటుతుందన్నారు. ధర్మ ధ్వజం ప్రపంచానికి ఒక స్ఫూర్తి, ప్రేరణ ఇస్తుందని స్పష్టం చేశారు. కర్మ,కర్తవ్యాల ప్రాముఖ్యాన్ని ధర్మ ధ్వజం వివరిస్తుందన్నారు. పేదలు, దుఃఖితులు లేని సమాజాన్ని మనం ఆకాంక్షిస్తున్నామని ప్రధాని మోదీ తెలిపారు. ఈ ధ్వజారోహణ కార్యక్రమంతో శతాబ్దాల నాటి గాయాలు మానిపోయాయన్నారు. ఒక వ్యక్తి పురుషోత్తముడిగా ఎలా ఎదిగారో అయోధ్య చెబుతుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయోధ్యలో ధ్వజారోహణ కార్యక్రమంతో శతాబ్దాల నాటి గాయాలు మానిపోయానని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

# లోకల్ ఫైట్‌కు రెడీ..!






### మోగిన స్థానిక ఎన్నికల నగారా

### డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో పోలింగ్

### అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్

### రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని వెల్లడి

హైదరాబాద్, నవంబర్ 25 (నమస్తే ఉదయం)

తెలంగాణలో పంచాయతీ ఎన్నికల నగారా మోగింది. మూడు దశల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ మేరకునోటిఫికేషన్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. మంగళవారం సాయంత్రం నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఈ మేరకు వివరాలు వెల్లడించారు. మొత్తం మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించబోతున్నట్లు చెప్పారు. డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో పోలింగ్ నిర్వహించబోతున్నట్లు చెప్పారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్, మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపడతామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ నేటి నుంచే అమల్లోకి వస్తుందని స్పష్టం చేశారు. సెప్టెంబర్ 29న ఎన్నికల షెడ్యూల్ ప్రకటించాం. కొన్ని కారణాల వల్ల అక్టోబర్ 9న షెడ్యూల్‌పై స్టే విధించారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ ఓటర్లు 1.66 కోట్ల మంది ఉన్నారు. 4,200 సర్పంచ్ స్థానాలకు, 37,440 వార్డులకు తొలి దశలో ఎన్నికలు నిర్వహిస్తాం అని ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని తెలిపారు. గురువారం నుంచి తొలి విడత పోలింగ్‌కు సంబంధించిన నామినేషన్లు స్వీకరించనున్నారు. రెండో విడత ఎన్నికలకు ఈ నెల 30 నుంచి, మూడో విడత ఎన్నికలకు డిసెంబర్ 3 నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. రెండో విడతలో 4,333 సర్పంచ్ స్థానాలు, 38,350 వార్డులకు పోలింగ్ జరగనుండగా.. మూడో విడతలో 4,159 సర్పంచ్ స్థానాలు, 36,452 వార్డులకు పోలింగ్ నిర్వహించనున్నారు.



### కొత్తగా మరో విద్యుత్ డిస్కమ్ ఏర్పాటుకు నిర్ణయం

### ఎన్‌టిపిసి ఆధ్వర్యంలో రామగుండంలో పవర్ ప్లాంట్ ఏర్పాటు

### పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ విభాగంలో పెట్టుబడులకు ఆహ్వానం

### తెలంగాణ కేబినేట్ కీలక నిర్ణయాలు

## 27 మున్సిపాలిటీలు, కార్పోరేషన్‌లు

# జీహెచ్ఎంసీలో విలీనం

హైదరాబాద్, నవంబర్ 25 (నమస్తే ఉదయం)

జీహెచ్ఎంసీని విస్తరించేందుకు తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. హైదరాబాద్‌ను ఆనుకుని ఉన్నా 27 మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సమావేశమైన మంత్రివర్గం సుమారు 4 గంటలకుపైగా వివిధ అంశాలపై చర్చించింది. రాష్ట్ర మంత్రి వర్గం తీసుకున్న నిర్ణయాలను డిప్యూటి సిఎం,మంత్రి శ్రీధర్‌బాబు,జూపల్లి కృష్ణారావులు మీడియాకు వెల్లడించారు. హైదరాబాద్ తెలంగాణ కోర్ అర్బన్ ఏరియా పరిధిలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లన్నీ జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఔటర్ రింగ్ రోడ్ లోపల, బయట, ఓఆర్ఆర్‌ను ఆనుకొని ఉన్న 27 అర్బన్ లోకల్ బాడీస్ (మున్సిపాలిటీ, కార్పొరేషన్లను) జీహెచ్ఎంసీలో విలీనం చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పెద్ద అంబర్‌పేట్, జల్‌పల్లి, శంషాబాద్, తుర్కయంజాల్, మణికొండ, నార్సింగి, ఆదిభట్ల, మేడ్చల్, నాగారం, దమ్మాయిగూడ, పోచారం, ఘట్‌కేసర్, గుండ్లపోచంపల్లి, తూంకుంట, తుక్కుగూడ, కొంపల్లి, దుండిగల్, బొల్లారం, తెల్లాపూర్, అమీన్‌పూర్, బడంగ్‌పేట్, బండ్లగూడ జాగీర్, మీర్‌పేట, బోడుప్పల్, నిజాంపేట్, పీర్జాదిగూడ, జవహర్‌నగర్ మున్సిపాలిటీలను జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. దీంతో హైదరాబాద్ పరిధి మరింత పెరుగుతందన్నారు. అంతేకాకుండా మరో విద్యుత్ డిస్కమ్ ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రులు తెలిపారు. కొత్త డిస్కమ్ పరిధిలోకి లిఫ్ట్ ఇరిగేషన్ కనెక్షన్లు, హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై, వ్యవసాయ కనెక్షన్లు, మిషన్ భగీరథ కనెక్షన్లు వస్తాయన్నారు. వచ్చే పదేళ్లలో విద్యుత్ డిమాండ్‌కు అవసరమైన ఏర్పాట్లపై చర్చినట్లు వివరించారు.

## తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025



హైదరాబాద్, నవంబర్ 25 (నమస్తే ఉదయం)

డిసెంబర్ 8, 9 తేదీల్లో నిర్వహించే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 నిర్వహణ, సంబంధిత ఏర్పాట్లపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వివిధ విభాగాల వారీగా సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్‌కు తుది మెరుగులు దిద్దుతున్నారు. మంగళవారం నుంచి నవంబర్ 30 వరకు కమాండ్ కంట్రోల్ సెంటర్లో వరు సగా ఈ సమీక్ష సమావేశాలు జరుగుతాయి. డిసెంబర్ 8, 9 తేదీల్లో నిర్వహించే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 నిర్వహణ, సంబంధిత ఏర్పాట్లపై ముఖ్య మంత్రి ఎ.రేవంత్ రెడ్డి వివిధ విభాగాల వారీగా సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్ కు తుది మెరుగులు దిద్దుతున్నారు. మంగళవారం నుంచి నవంబర్ 30 వరకు కమాండ్ కంట్రోల్ సెంటర్లో వరుసగా ఈ సమీక్ష సమావేశాలు జరుగుతాయి.

## 9,292 ఎకరాలు ధారాదత్తం చేసేందుకు

# హిల్ట్ పాలసీ

### విలువైన భూములు హాంఫట్

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు

హైదరాబాద్, నవంబర్ 25 (నమస్తే ఉదయం)

సిఎం రేవంత్ రెడ్డి అవినీతి కోసమే హిల్ట్ పాలసీ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. 9,292 ఎకరాలు ధారాదత్తం చేసేందుకు హిల్ట్ పాలసీ అని అన్నారు. విద్యార్థులు, రాష్ట్ర ప్రజల భవిష్యత్తును తాకట్టు పెడుతూ రేవంత్ సర్కార్ హిల్ట్ పాలసీకి నిర్ణయం తీసుకుందని కేటీఆర్ అన్నారు. ఒకప్పుడు పరిశ్రమలు, ప్రజల ఉపాధి కోసం ఇచ్చిన భూములను ప్రైవేటు వ్యక్తులు అపార్ట్‌మెంట్లు కడతామంటే ప్రభుత్వం అనుమతినిస్తోందని తెలిపారు. దాదాపు 9,292 ఎకరాలు ధారాదత్తం చేసేందుకు హిల్ట్ పాలసీని తీసుకొస్తున్నారని కేటీఆర్ తెలిపారు. దాదాపు

ఆ భూములన్నింటికీ రేవంత్ సోదరులు, అనుయాయులు ఒప్పందాలు చేసుకున్నారని పేర్కొన్నారు. లక్షన్నర గజం విలువ చేసే భూమికి 10 వేలు కడితే చాలని పాలసీ తెచ్చారని తెలిపారు. పారిశ్రామిక వాడల భూములను అమ్మి 4-5లక్షల కోట్ల కుంభకోణం చేయాలని



చూస్తున్నాడని అన్నారు. అంబానీ, అదానీలను ఒకే దెబ్బకు క్రాస్ చేయాలని రేవంత్ రెడ్డి స్కెచ్ వేశారని తెలిపారు. రేవంత్ రెడ్డి మనుమలు, మునిమలు కూర్చొని తిన్నా కూడా అరిగిపోని ఆస్తిని వెనకేసుకోవాలని ఈ స్కామ్‌కు తెరతీశాడని చెప్పారు. 50-60 ఏళ్లుగా హైదరాబాద్‌లో 21 పారిశ్రామికవాడలు ఏర్పడ్డాయని పేర్కొన్నారు. ప్రజల భూములు తీసుకుని ప్రభుత్వం పరిశ్రమలకు ఇచ్చిందని చెప్పారు. నగరం విస్తరిస్తున్న కొద్దీ పరిశ్రమలు మధ్యలోకి వచ్చాయని తెలిపారు.




## ఐ బొమ్మ రవి ఖతర్నాక్!

### బెట్టింగ్, గేమింగ్ యాప్ ఈజీ మనీ

### యాడ్ బుల్ కంపెనీ రవిదే.. సీసీఎస్ అడిషనల్ సీపీ శ్రీనివాస్

హైదరాబాద్, నవంబర్ 25 (నమస్తే ఉదయం)

ఐబొమ్మ రవి కేసుకు సంబంధించి అధికారులు దర్యాప్తును వేగవంతం చేశారు. కీలక సమాచారాన్ని రాబడుతున్నారు. మంగళవారం మధ్యాహ్నం ఐబొమ్మ రవి కేసుపై సీసీఎస్ అడిషినల్ సీపీ శ్రీనివాస్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రవికి బెట్టింగ్, గేమింగ్ యాప్స్ ద్వారా డబ్బులు వచ్చేవని అన్నారు. యాడ్ బుల్ కంపెనీ రవికి చెందినదేనని తెలిపారు. యాడ్స్ ద్వారా వచ్చిన డబ్బుల్ని యాడ్ బుల్ కంపెనీకి మళ్లించారని చెప్పారు. ఇమంది రవి ఇప్పటి వరకు 20 కోట్ల రూపాయల వరకు సంపాదించాడని వెల్లడించారు. సీపీ శ్రీనివాస్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. 'ఐబొమ్మ, బప్పం సైట్లను రవి స్నేహితుడు నిఖిల్ డిజైన్ చేశాడు. ఐబొమ్మ రవి ఓవర్ కాన్ఫిడెన్స్‌తోనే దొరికాడు. రవి భార్య మాకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. మరికొన్ని పైరసీ వెబ్‌సైట్లు నడుస్తూనే ఉన్నాయి. మూవీరూల్జ్, తమిళ్‌ఎంవీ లాంటి పైరసీ సైట్లు ఇంకా నడుస్తున్నాయి. పైరసీ సైట్ల నిర్వాహకులను పట్టుకునే పనిలోనే ఉన్నాం. ఐబొమ్మ పాపులర్ అయ్యాక.. దానిపేరును చాలామంది వాడుకుంటున్నారు.

# యువ వ్యవసాయ శాస్త్రవేత్తలు అంకితభావంతో పనిచేయాలి : డాక్టర్ హిమాన్ను పాఠక్

బుద్వేల్, నవంబరు 25 (నమస్తే ఉదయం) : అగ్రికల్చరల్ సైంటిస్ట్ రిక్రూట్మెంట్ బోర్డ్ ద్వారా ఎంపికైన ప్రొబేషనరీ యువ శాస్త్రవేత్తలకు మూడు నెలల పాటు రాజేంద్రనగర్ లోని నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్మెంట్ లో నిర్వహించే ఫౌండేషన్ కోర్సు మంగళవారం ముగిసింది. ఈ శిక్షణ లో దేశంలోని 22 రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న 35 వ్యవసాయ విభాగాలకు చెందిన 107 మంది ప్రొబేషనరీ యువ శాస్త్రవేత్తలు తమ మూడు దశల ఫౌండేషన్ శిక్షణను పూర్తి చేశారు. వారికి దేశవ్యాప్తంగా ఉన్న భారత వ్యవసాయ పరిశోధన సంస్థలలో పోస్టింగ్‌లు లభించాయి. ఫోకార్స్ అనేది నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్మెంట్ లో ప్రధాన సామర్థ్య నిర్మాణ కార్యక్రమం. 2050 నాటికి భారత దేశంలో వ్యవసాయ అభివృద్ధి సాధించడంలో దోహదపడే ప్రొఫెషనల్ పరిశోధకుల కేడర్‌ను అభివృద్ధి చేయడం లక్ష్యంగా పెట్టుకుని ఈ శిక్షణ ను నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశంలో ఇక్రిశాట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ హిమాన్ను పాఠక్ పాల్గొని ప్రసంగించారు దేశంలోని అత్యధిక


శిక్షణ పూర్తి చేసుకున్న ప్రొబేషనరీ వ్యవసాయ శాస్త్రవేత్తలకు సర్టిఫికెట్ లను అందచేస్తున్న డాక్టర్ హిమాన్ను పాఠక్, డాక్టర్ గోపాల్ లాల్, తదితరులు

జనాభాకు సేవ చేసే ఏకైక వృత్తి వ్యవసాయ శాస్త్రవేత్త కు ఉంటుందని అన్నారు. వృత్తిలో పురోగతి సాధించడానికి నిజాయితీ, వినయంతో సమాజానికి సేవ చేయండి అని యువ వ్యవసాయ శాస్త్రవేత్తలకు ఆయన సూచించారు. ఎల్లప్పుడూ నేర్చుకోవడానికి ముందుండాలన్నారు. గెస్ట్ ఆఫ్ ఆనర్ గా పాల్గొన్న కావేరి విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ వి ప్రవీణ్ రావు మాట్లాడుతూ, పరిశోధనా కార్యకలాపాలలో సాంకేతిక జోక్యంతోనే వ్యవసాయ రంగం యొక్క భవిష్యత్తు సవాళ్లను పరిష్కరించగలం అన్నారు. కెరీర్ లో విజయవంతం కావడానికి ఇతర ప్రభుత్వవిభాగాలు, ప్రసిద్ధ సంస్థలతో సహకారం చాలా అవసరం అన్నారు. పరిశోధనను రైతుల్లోకి తీసుకువెళ్లటానికి కమ్యూనికేషన్ నైపుణ్యాలు చాలా ముఖ్యమైనవని సూచించారు. నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్మెంట్ యాక్టింగ్ డైరెక్టర్ డాక్టర్ గోపాల్ లాల్ మాట్లాడుతూ రైతు సమాజానికి, చిన్న రైతులకు సేవ చేయడం యువ శాస్త్రవేత్తల ముఖ్య ఉద్దేశ్యం గా ఉండాలన్నారు. నిజాయితీ, సమగ్రత, క్రమశిక్షణ, కృషి తో మాత్రమే కెరీర్‌లో ముందుకు వెళ్లగలుగుతారన్నారు . వ్యక్తిగత జీవితంలో శ్రేయస్సు కోసం కుటుంబం, తల్లిదండ్రులతో సంబంధాన్ని కొనసాగించడం చాలా అవసరం అన్నారు. డాక్టర్ సందీప్, డాక్టర్ మేఘా శర్మలను ఉత్తమ శిక్షణార్థులుగా ఎంపిక చేసి సన్మానించారు. కోర్సు సమన్వయకర్త డాక్టర్ డి. దామోదర్ రెడ్డి, కోర్సు పాఠ్యాంశాల్లో తీసుకువచ్చిన ఆవిష్కరణలు, ఫీల్డ్ ఎక్స్‌పీరియన్స్ శిక్షణ మొదలైన వాటి గురించి వివరించారు. కోర్సు సమన్వయకర్త డాక్టర్ రమేష్ నాయక్ శిక్షణ లో పాల్గొన్న వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అకాడమీ అధ్యాపకులు, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.


అత్తాపూర్ అంబియన్స్ ఫోర్ట్ కాలనీలో బహుళ అంతస్తు నిర్మాణాలు

## గేటెడ్ కమ్యూనిటీలో బహుళ అంతస్తు నిర్మాణాలా?

రాజేంద్రనగర్, నవంబరు 25 (నమస్తే ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ అత్తాపూర్ అంబియన్స్ ఫోర్ట్ కాలని గేటెడ్ కమ్యూనిటీ. అయితే ఇక్కడ గత కొన్ని రోజులుగా బహుళ అంతస్తు భవనాలు నిర్మిస్తున్నారు. దీనిపై కాలనీ వాసులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. గేటెడ్ కమ్యూనిటీ లో బిల్డర్ నిర్మించిన ప్రకారమే నిర్మాణాలు చేపట్టాలి. అలా కాకుండా కొందరు రాజకీయ పలుకుబడితో బహుళ అంతస్తు భవనాలు నిర్మిస్తున్నారు. దీనిపై కాలనీ వాసులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ అధికారులు, ముఖ్యంగా టౌన్ ప్లానింగ్ సెక్షన్ అధికారులు దృష్టి సారించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

## తాగునీటి వృథా.. వ్యక్తికి ఫైన్..!

### ఎవరైనా ఇలా చేస్తే చర్యలు తీసుకుంటామని ఎండీ హెచ్చరిక

హైదరాబాద్, నవంబర్ 25(నమస్తే ఉదయం) జలమండలి సరఫరా చేసే తాగునీటిని ఇతర అవసరాలకు వినియోగించిన వ్యక్తికి అధికారులు జరిమానా విధించారు. ఈ ఘటన బంజారా హిల్స్ లో జరిగింది.జలమండలి ఎండీ అశోక్ రెడ్డి బంజారా హిల్స్ ప్రధాన రహదారిపై వెళుతుండగా... రోడ్ నం. 12 లో ఓ వ్యక్తి జలమండలి సరఫరా చేసే నీటితో కార్ ను కడుగుతూ కనిపించారు.దీంతో ఎండీ ఆగ్రహం వ్యక్తం చేసి.. తాగునీటిని ఇలా ఇతర అవసరాలకు వినియోగించవద్దని హెచ్చరించారు. అంతే కాకుండా అతనికి నోటీసు అందించి, జరిమానా వెయ్యాలని సంబంధిత మేనేజర్ ను ఆదేశించారు. ఎండీ ఆదేశాల మేరకు ఆ వ్యక్తికి రూ.10000 జరిమానా విధించారు.జలమండలి సరఫరా చేసే తాగునీరు ఇలా ఇతర అవసరాలకు వినియోగించద్దని ఎండీ విజ్ఞప్తి చేశారు. ఎవరైనా ఇలాంటి పనులు చేస్తే.. తగిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.





ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ కు ధన్యవాదాలు తెలుపుతున్న దుర్గా హిల్స్ కాలనీ వాసులు

## ప్రజలకిచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తున్నాం: ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

బుద్వేల్, నవంబర్ 25( నమస్తే ఉదయం) ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తున్నానని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టీ ప్రకాష్ గౌడ్ ఉన్నారు. మంగళవారం మైలార్ దేవుపల్లి డివిజన్ పరిధిలోని దుర్గాహిల్స్ కాలనీ అసోసియేషన్ సభ్యులు కాలనీలో జలమండలి నిధులతో భూగర్భ డ్రైనేజీ, మంచినీటి పైప్ లైన్ వ్యవస్థ ఏర్పాటు చేయించినందుకు ఎమ్మెల్యే నివాసంలో ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రజాహితమే తన జీవితాశయం అన్నారు. ప్రజల కోసం నిరంతరం పనిచేస్తూ క్షేత్ర స్థాయిలో సమస్యలను పరిష్కరించటానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నానన్నారు. అందుకే నాలుగు పర్యాయాలు తనను ప్రజలు ఎమ్మెల్యే గా గెలిపించారన్నారు. దుర్గాహిల్స్ లో మంచినీటి సమస్యను అడిగిన వెంటనే పరిష్కరించి ప్రజలకు అండగానిలిచారని అసోసియేషన్ సభ్యులు పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ....ప్రజా సమస్యలను నా దృష్టికి తీసుకొచ్చిన వెంటనే స్పందించడం వలన ప్రజలు నన్ను నాలుగో సారి అసెంబ్లీ కి పంపించారని గుర్తు చేశారు. నియోజకవర్గం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూనే ఉంటానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ట్ ప్రేమ్ గౌడ్, శ్రీధర్ గౌడ్, వెంకట్రావు, దండు వెంకటరెడ్డి, సుదర్శన్ రెడ్డి, నరేష్, విష్ణువర్ధన్ రెడ్డి వి విష్ణువర్ధన్ రెడ్డి,విశ్వనాథ్ జిశ్వనాథ్ జి కాలనీవాసులు పాల్గొన్నారు,కాలనీవాసులు పాల్గొన్నారు

## బీఎస్సీ హెూమ్ సైన్స్/కమ్యూనిటీ సైన్స్, ఫుడ్ సైన్స్, టెక్నాలజీ కోర్సులకి ఈ నెల 27వ తేదీన స్పాట్ కౌన్సిలింగ్

బుద్వేల్, నవంబరు 25 (నమస్తే ఉదయం) : ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వ విద్యాలయం కు అనుబంధం గా ఉన్న సైఫాబాద్ కమ్యూనిటీ సైన్స్ కళాశాల లో ఖాళీ గా ఉన్న నాలుగేళ్ల బీఎస్సీ హెూమ్ సైన్స్ , కమ్యూనిటీ సైన్స్, ఫుడ్ టెక్నాలజీ కోర్సు ల్లో ప్రవేశాల కోసం ఈ నెల 27 వ తేదీన స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ వి. విజయలక్ష్మి ఒక ప్రకటన లో తెలిపారు. తెలంగాణ ఈయేపీ సెట్ 2025 లో అర్హత సాధించి ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఈ స్పాట్ కౌన్సిలింగ్ కి నేరుగా హాజరు కావొచ్చని విజయలక్ష్మి తెలిపారు. 27 వ తేదీ మధ్యాహ్నం హ్నం రెండు గంటల నుంచి రాజేంద్రనగర్ లోని విశ్వవిద్యాలయం ఆడిటోరియం లో ఈ కౌన్సిలింగ్ ని నిర్వహించనున్నట్లు విజయలక్ష్మి పేర్కొన్నారు. ఈ కోర్సు పూర్తి చేసిన వారికి మహిళా శిశు సంక్షేమ శాఖలో సీడీపీఓ , ఎక్స్ టెన్షన్ ఆఫీసర్ ఉద్యోగ అవకాశా లు ఉంటాయన్నారు . వైద్య, ఆరోగ్య రంగాలలో డైటీ షియన్ ఉద్యోగాలు లభిస్తాయని, టెక్స్ టైల్స్ తదితర రంగాల్లో ప్రభుత్వ,ప్రయివేటు రంగాలలో మంచి ఉపాధి అవకాశాలు ఉన్నాయని విజయ లక్ష్మి వివరించారు. పూర్తి వివరాలు విశ్వవిద్యాలయం వెబ్ సైట్ %షషష.జూయ్ఖబ.వంబ.అఅ% లో చూడవచ్చని విజయలక్ష్మి తెలిపారు.


డాక్టర్ వి విజయ లక్ష్మీ




## క్యాసారం అభివృద్ధికి 3 కోట్ల 25 లక్షల రూపాయలు

### పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసిన పటాన్ చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

పటాన్ చెరు, నవంబర్ 25(నమస్తే ఉదయం): పటాన్ చెరు మండల పరిధిలోని క్యాసారం గ్రామంలో మూడు కోట్ల 25 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి, పలు నిర్మాణాలకు ప్రారంభోత్సవాలు నిర్వహించారు పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కిర్బీ పరిశ్రమ నుండి క్యాసారం మీదుగా ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ వరకు వెళ్లే ప్రధాన రహదారిలో పరిధిలో ప్రజల సౌకర్యార్థం రెండు కోట్ల 75 లక్షల రూపాయల అంచనా వ్యయంతో హై లెవెల్ బ్రిడ్జి నిర్మించడం జరిగిందని తెలిపారు. క్యాసారం గ్రామంలోని విద్యార్థుల సౌకర్యార్థం 50 లక్షల రూపాయలతో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేయడం జరిగిందని పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామం, పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళ్ళడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే చెప్పారు.

## పటాన్ చెరు పరిధిలోని 11 గ్రామ పంచాయతీలకు మొదటి విడతలో ఎన్నికలు

పటాన్ చెరు నవంబర్ 25(నమస్తే ఉదయం): పంచాయతీలకు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసిన నేపథ్యంలో పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని 11 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగనున్నాయి. మొదటి విడతలో భాగంగా డిసెంబర్ 11న జరిగే ఎన్నికల్లో నియోజకవర్గ పరిధిలోని 11 గ్రామ పంచాయతీలలోనీ 102 వార్డు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయిన నేపథ్యంలో ఆయా గ్రామాల్లో ఎన్నికల వాతావరణం నెలకొంది. ఇప్పటికే పలు పార్టీల నేతలు ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆయా ఏర్పాట్ల పై సమాలోచనలు చేస్తున్నారు.






## అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం

### ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

పటాన్ చెరు నవంబర్ 25(నమస్తే ఉదయం): పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలో 23 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న అంతర్గత మురుగునీటి కాలువలు, అంతర్గత రహదారుల మరమ్మత్తు పనులకు పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శ్రీకారం చుట్టారు. అభివృద్ధి , సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకట కిషన్, మాజీ సర్పంచులు వెంకట్ రెడ్డి, గడ్డం శ్రీశైలం, మల్లారెడ్డి, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నవోదయలో ఆకట్టుకున్న ఆదర్శ గ్రామ సభ

### వట్టెం జవహర్ నవోదయ విద్యాలయంలో విజయవంతంగా నిర్వహింపబడిన మోడల్ యూత్ గ్రామసభ

బిజినేపల్లి, నవంబర్ 25(నమస్తే ఉదయం) బిజినేపల్లి మండల పరిదిలోని వట్టెంజవహర్ నవోదయ విద్యాలయ లో మంగళవారం విద్యాలయ ప్రాంగణంలో మోడల్ యూత్ గ్రామసభ విజయవంతంగా నిర్వహింపబడింది. భారత ప్రభుత్వ విద్యా శాఖ, గిరిజన సంక్షేమ శాఖ, పంచాయతీ రాజ్ శాఖ ల సంయుక్త ఆధ్వర్యంలో కార్యక్రమ కన్వీనర్ వడ్ల భాస్కరాచారి ప్రారంభోపన్యాసం తో ప్రారంభమైంది. కో కన్వీనర్ శ్రీమన్నారాయణ గ్రామ సభ ముఖ్య ఉద్దేశ్యాన్ని వివరించారు. ఇన్ ఛార్జీ ప్రిన్సిపాల్ జీ.జానకిరాములు విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తూ విద్యార్థి దశ నుండే ప్రజాస్వామ్య విలువలను పెంపొందించుకోవాలన్నారు.ముఖ్య అతిథులుగా పంచాయితీ కార్యదర్శి కే.పద్మ, తాజాబ్మాజీ సర్పంచులు బత్తిన అమృత రెడ్డి, ఎం.రాము నాయక్ లు హాజరై



కార్యక్రమాన్ని వీక్షించి విద్యార్థుల ప్రదర్శనను కొనియాడారు. సుమారు 40 మంది విద్యార్థినీ విద్యార్థులు ఈ కార్యక్రమంలో సర్పంచ్ గా, వార్డు మెంబర్లుగా వివిధ విభాగాలప్రతినిధులు,గ్రామస్తులుగా వ్యవహరించారు . ఈ గ్రామ సభలో ఈ క్రింది విషయాలపై సమగ్ర చర్చ జరిగింది. గ్రామ పాఠశాల రిపేరు, ఆరోగ్యము , పరిశుభ్రత ,ప్లేగ్రౌండ్ నిర్మించడం ,హెల్త్ క్యాంప్ నిర్వహించడం, పర్యావరణ సమతుల్యత, ప్రైమరీ హెల్త్ సెంటర్ బిల్డింగ్ రిపేరు, కమ్యూనిటీ హాల్ నిర్మించడం,




స్వయం సహాయక గ్రూపులకు పని విషయంలో అవకాశాలు కల్పించడం ఇత్యాది విషయాలపై సుమారు 45 నిమిషాల పాటు ఆసక్తికరమైన చర్చ జరిగిందని తరువాత సభ్యులచే ప్రతిపాదించబడిన తీర్మానాలన్నీ ఆమోదింపబడ్డాయని మరియు బడ్జెట్ కేటాయింపులపై సమగ్ర మరియు వాడి వేడి చర్చ జరిగింది. ఈ కార్యక్రమములో ముఖ్యఅతిథిలు మాట్లాడుతూ ఇటువంటి మోడల్ గ్రామసభలు విద్యాలయాల్లో నిర్వహించడం వల్ల విద్యార్థిని విద్యార్థుల్లో ప్రజాస్వామ్య వ్యవస్థ పై, గ్రామ స్వరాజ్యం పై, గ్రామాభివృద్ధిపై మరియు నాయకత్వ లక్షణాలపై చక్కటి అవగాహన ఏర్పడుతుందని అన్నారు. చక్కటి తర్ఫీదు ఇచ్చి ఇంతటి చక్కటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన విద్యాలయ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా విశిష్ట అతిథిగా వచ్చిన పద్మ మాట్లాడుతూ ఈ సభ వీక్షించిన తర్వాత తమ గ్రామంలో తాము క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న గ్రామసభలు గుర్తుకు వచ్చాయని ఆమె చెప్పడమైనది. ఇటువంటి కార్యక్రమాల్లో నవోదయ విద్యార్థిని విద్యార్థులు పాల్గొని సంపూర్ణ వికాసానికై పాటుపడుతున్నందుకు మరియు మన దేశాన్ని 2047 వ సంవత్సరం వరకు అభివృద్ధి చెందిన దేశంగా రూపాంతరం చేయడంలోవిద్యార్థిని విద్యార్థులు పాత్ర ఎంతో ఆవశ్యకమని ఇన్ ఛార్జీ ప్రిన్సిపాల్ ఈ సందర్భంగా ఉదహరించారు. ఇంతటి చక్కటి అర్థవంతమైన కార్యక్రమాన్ని విద్యాలయాల్లో నిర్వహించడానికి అవకాశం కల్పించిన నవోదయ విద్యాలయ సమితి ,న్యూఢిల్లీ వారికి మరియు కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వానికి వడ్ల భాస్కరాచారి గారు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## మహిళలు ఆత్మగౌరవంతో బతికేలా

# రుణాలు సద్వినియోగం చేసుకోవాలి



గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 25(నమస్తే ఉదయం)ప్రభుత్వం మహిళా స్వయం సహాయక సంఘాలకు ఇస్తున్న రుణాలను సభ్యులందరూ సద్వినియోగం చేసుకోవాలని, ఫలితంగా మహిళలు ఆత్మగౌరవంతో బతికేందుకు, ఆర్థికంగా ఎదిగేందుకు అవకాశం ఉందని గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం ఐడిఓసి లోని సమావేశపు మందిరంలో సేర్ప్ ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి స్వయం సహాయక సంఘాల సభ్యులకు అట్టహాసంగా జరిగిన వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ తో కలిసి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహిళా సంఘాల్లో ఉన్న ప్రతి ఒక్క సభ్యురాలికి గుర్తింపు, గౌరవం ఉండాలని ప్రభుత్వం ఇందిరమ్మ చీరలను అందజేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న రుణాలతో వ్యాపారాలు చేసుకుంటూ, వచ్చిన ఆదాయాన్ని పొదుపు చేస్తూ కుటుంబ అవసరాలకు వినియోగిస్తుండడంతో కుటుంబ నిర్వహణలో మహిళలు కీలక శక్తిగా ఎదుగుతున్నారని కొనియాడారు. పిల్లల పెళ్లిళ్లు చేయడానికి, ఇంటి నిర్మాణాలకు, ఇతర కుటుంబ అవసరాలకు గతంలో ప్రైవేట్ వ్యక్తులతో అప్పులు చేసి వడ్డీలు కట్టేందుకు ఇబ్బందులు పడాల్సి వచ్చేదని, ప్రస్తుతం ప్రభుత్వం అందజేస్తున్న వడ్డీ లేని రుణాలతో మహిళలు ఆర్థిక ప్రగతి సాధించేందుకు ఆస్కారమేర్పడిందన్నారు. ఇదివరకు కరువు కాటకాలకు నిలయంగా ఉన్న గద్వాల ప్రాంతంలో ప్రస్తుతం సాగునీరు పుష్కలంగా ఉండడంతో మంచి పంటలు పండుతున్నాయని, ఆ పంటలను ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మహిళల ద్వారానే ప్రభుత్వం కొనుగోలు చేస్తోందన్నారు. కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ సంకల్పమని, అందులో భాగంగానే అనేక సంక్షేమ పథకాల్లో మహిళలకు పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ సంకల్పాన్ని నెరవేర్చేలా మహిళలు తీసుకున్న రుణాలతో వ్యాపారాలు చేసుకుంటూ ఆర్థికంగా ఎదగాలని, రూ.10 కోట్లకు అధిపతులు కావాలని ఆకాంక్షించారు. మహిళలు అభివృద్ధి చెందితేనే వారి గ్రామాలు, జిల్లా, రాష్ట్రం కూడా ప్రగతి పథంలో ముందుకు దూసుకెళ్తుందన్నారు. మహిళలకు వివిధ వ్యాపార రంగాల్లో శిక్షణ ఇచ్చేందుకు గద్వాలలో మహిళ శిక్షణ కేంద్రం నిర్మాణంలో ఉందని, రెండు నెలల్లోనే ప్రారంభించనున్నట్లు చెప్పారు. సన్న బియ్యం, ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, కొత్త రేషన్ కార్డులు, కళ్యాణ లక్ష్మి వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలతో ప్రభుత్వం ముందుకెళ్తోందనీ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ మాట్లాడుతూ... గత శనివారం గద్వాల మండలం గోనుపాడు గ్రామంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం సందర్భంగా పలువురు మహిళా సంఘాల సభ్యులు వడ్డీ లేని రుణాలు కావాలని కోరారని, ప్రభుత్వ నిర్ణయంతో త్వరగానే సాకారం కావడం సంతోషంగా ఉందన్నారు. ప్రస్తుతం జిల్లాకు మొత్తం 4724 సంఘాలకు రూ.5.10 కోట్ల వడ్డీ లేని రుణాలు రావడం జరిగిందని, ఇదివరకు కూడా వడ్డీ లేని రుణాలు అందజేయడం జరిగిందన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాల్లో లేని మహిళలను కూడా సంఘాల్లో చేర్పించి ప్రతి ఆడపడుచు ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేయాలని సూచించారు. మహిళలు పెట్రోల్ బంకుల, సోలార్ పవర్ ప్లాంట్ నిర్వహణతో కూడా సంపాదించే అవకాశాన్ని కలిగించడం జరిగిందన్నారు. ప్రభుత్వం నుంచి బస్సులు కొనుగోలు చేసేందుకు జిల్లాలోని మూడు మండలాల మహిళా సంఘాలకు సబ్సిడీ రుణాలు ఇవ్వడం జరిగిందని, మిగిలిన మండలాలకు కూడా త్వరలోనే బస్సులు కొనుగోలు చేసేందుకు సహకరిస్తామన్నారు. ఈ బస్సులను ఆర్టీసీకి అద్దెకు ఇవ్వడంతో మంచి ఆదాయాన్ని పొందవచ్చు అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల్లోను మహిళలకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని, జిల్లాలోని ఆయా పాఠశాలల్లో రూ.10 కోట్లకు పైగా నిధులతో మరమ్మతులు చేయించడం జరిగిందన్నారు. పంచాయతీ ఎన్నికల్లోను ప్రభుత్వం మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించడం గర్వకారణమన్నారు. అనంతరం గద్వాల నియోజకవర్గ వర్గానికి సంబంధించి 2248 స్వయం సహాయక సంఘాల గ్రూపులకు రూ.2.28 కోట్ల విలువైన చెక్కును ఎమ్మెల్యే కలెక్టర్ తో కలిసి ఆయా మహిళా సంఘాల సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ ఏపీడి శ్రీనివాసులు, డిపిఎం లు సలోమి, అరుణ, ఆయా మండలాల మహిళ సంఘాల అధ్యక్షులు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## బాల్య వివాహాన్ని అడ్డుకున్న అధికారులు

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 25(నమస్తే ఉదయం)బాల్య వివాహం చేస్తునట్లు అందిన సమాచారంపై బాలల సంరక్షణ కౌన్సిలర్ సురేష్, ఐసీడీఎస్ సూపర్వైజర్ సురేఖ, గ్రామ పంచాయతి ఆఫీసర్, పోలీస్ కానిస్టేబుల్ రామ స్వామి , చైల్డ్‌లైన్ సిబ్బంది కళావతి కలిసి మంగళవారం కుచినేర్ల గ్రామానికి చేరుకుని బాల్య వివాహాన్ని అడ్డుకున్నారు.అధికారులు అమ్మాయి తల్లిదండ్రులకు బాల్య వివాహం వల్ల కలిగే నష్టాలు, చట్టపరమైన చర్యలు, మరియు పిల్లల భవిష్యత్తుపై ప్రభావం గురించి అవగాహన కల్పించారు. తరువాత బాలికతో ప్రత్యేకంగా మాట్లాడగా, ఆమె చదువు కొనసాగించాలని తెలిపింది.అమ్మాయిని అక్కడి నుండి రక్షించి బాలల సంక్షేమ సంఘం హాజరు పరిచారు. చైల్డ్ వెల్ఫేర్ ప్రింటర్ ఆదేశాల మేరకు ప్రస్తుతం బాలికను సఖి కేంద్రానికి తరలించారు.

## మాజీ జెడ్ పి టి సోలిపూర్ రవీందర్ రెడ్డిని పరామర్శించిన సీనియర్ నాయకులు భీమ్ రెడ్డి





కొత్తకోట, నవంబర్ 25(నమస్తే ఉదయం) మాజీ జెడ్ పిటిసిసోలిపూర్ టీ రవీందర్ రెడ్డి , సోదరులు బాలిశ్వర్ రెడ్డి శేకర్ రెడ్డి జగదీశ్వర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి , రఘుమా రెడ్డి ల మాతృ మూర్తి టీ పద్మమ్మ దశదిన కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా సీనియర్ నాయకులు మూలమళ్ళ భీమ్ రెడ్డి పాల్గొని పద్మమ్మ చిత్రపటానికి నివాళ్లు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.



## జిహెచ్ఎంసి పరిధిలోకి బొల్లారం, అమీన్‌పూర్, తెల్లాపూర్ మున్సిపాలిటీలు

పటాన్ చెరు, నవంబర్25 (నమస్తే ఉదయం): రాష్ట్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయం మేరకు రింగ్ రోడ్డు ఆనుకుని ఉన్న మొత్తం 27 మున్సిపాలిటీలు జిహెచ్ఎంసి పరిధిలోకి వచ్చాయి. ఇందులో భాగంగా పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలో ఉన్న బొల్లారం, అమీన్ పూర్, తెల్లాపూర్ మున్సిపాలిటీలు జిహెచ్ఎంసి పరిధిలోకి వచ్చాయి. దీనికి సంబంధించిన సమాచారం రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు స్వయంగా ప్రకటించారు. ఇప్పటివరకూ మున్సిపాలిటీలు ఉన్న ఈ మూడు ప్రాంతాలు ఇకపై జిహెచ్ఎంసి పరిధిలోకి రావడం వల్ల మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.దీనికి సంబంధించిన అధికారిక గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడానికి మరో మూడు రోజుల సమయం పట్టనుంది.






## కాంగ్రెస్, బిఆర్ఎస్, పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు

### మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ

కొత్తకోట, నవంబర్ 25 (నమస్తే ఉదయం) కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని రాఘవేంద్ర కళ్యాణమండపం లో మంగళవారం ఏర్పాటుచేసిన గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల సమావేశం వనపర్తి శ్రీనివాస్ రెడ్డి పట్టణ అధ్యక్షుని అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు డి కే.అరుణ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్, బి.ఆర్.ఎస్.పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని కార్యకర్తలు,నాయకులు కలిసి కట్టుగా పని చేసి పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ కుటుంబ అవినీతి పాలనను, ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చకపోవడం వంటి విషయాలను ప్రజలకు తెలియజేయాలని ఆమె సూచించారు. గ్రామ పంచాయతీలకు ఇస్తున్న మొత్తం అభివృద్ధినిధులన్నీ కేంద్ర ప్రభుత్వానివేనని, వీధి దీపాల నుండి మొదలుకొని స్మశాన వాటికల నిర్మాణాల వరకు ఇస్తున్న మొత్తం నిధులని కేంద్ర ప్రభుత్వాన్నివేనని అన్నారు. ఈ సమావేశంలో మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, పార్లమెంట్ ఇన్చార్జి డోకూర్ పవన్ కుమార్ రెడ్డి, కొమ్ము భరత్ భూషణ్, శ్రీమతి పద్మజా రెడ్డి, రాజ వర్ధన్ రెడ్డి, కొండా ప్రశాంత్ రెడ్డి,దాబా శ్రీనివాస్ రెడ్డి, ఎస్ వెంకట్ రెడ్డి, నారాయణమ్మ, నవీన్ రెడ్డి, ఆర్మీ బాలస్వామి, రాఘవేందర్ రెడ్డి, రఘు, అమరేందర్ రెడ్డి, నరసింహ, స్టార్ బాలు, మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## అఖండ భారత దేశాన్ని అవతరింప జేసిన మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్

### మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ

కొత్తకోట, నవంబర్ 25( నమస్తే ఉదయం) సర్దార్ వల్లభాయ్ పటేల్150వ, జయంతి ఉత్సవాల్లో భాగంగా మేర యువభారత్ ర్యాలీలో మంగళవారం కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో మహబూబ్ నగ ర్ జిల్లా ఎంపీ డీకే అరుణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీకే అరుణ మాట్లాడుతూ, దాదాపు 564 పై గా సంస్థానలను సంఘాటితం చేసిన అఖండ భారతంగా అవతరింపజేసిన మహనీయుడు భారతదేశమాజీ ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ అని మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ కొనియాడారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తిగా తీసుకొని భిన్నత్వంలో ఏకత్వాన్ని ప్రతిబింబించే దేశ సంస్కృతిని ప్రపంచ నలుమూలల చాటి చెప్పే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.నైజాం నిరంకుశ పరిపాలన నుంచి హైదరాబాద్ సంస్థానం ను విముక్తి చేసిన గొప్ప నాయకుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్నగర్ మేరా భారత్ యువజన సర్వీసులు అధికారి కోట నాయక్, మహబూబ్ నగర్ బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, దేవరకద్ర ఇంచార్జ్ ప్రశాంత్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సైదయ్య, కొమ్ము భరత్ భూషణ్, వనపర్తి శ్రీనివాస్ రెడ్డి,రాజ వర్ధన్ రెడ్డి, నారాయణమ్మ వెంకట్ రెడ్డి, విద్యార్థులు, యువజన సంఘనాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు సేవ చేయడమే మన లక్ష్యం

### ఎంపీ కడియం కావ్య

### జిల్లా అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది.



మాట్లాడుతున్న దిశా కమిటీ చైర్మన్ ఎంపీ కడియం కావ్య

జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 25 (నమస్తే ఉదయం): పేద ప్రజలకు సేవ చేయడమే మనందరి ప్రధాన కర్తవ్యంమని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు, దిశ కమిటీ చైర్మన్ డాక్టర్ కడియం కావ్య అన్నారు. వరంగల్ ఎంపీ కడియం కావ్య అధ్యక్షతన జిల్లా కలెక్టరేట్ లో మంగళవారం జరిగిన 'దిశా' (జిల్లా అభివృద్ధి సహకార, మానిటరింగ్ కమిటీ) సమావేశంలో స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ లు పింకేష్ కుమార్, బెన్షలోమ్, డీసీపీ రాజమహేంద్ర నాయక్ పాల్గొన్నారు.ముందుగా జల సంరక్షణ కై వివిధ చర్యలని చేపట్టి కేంద్రం నుండి జిల్లా కి జల పురస్కారం వచ్చేలా కృషి చేసిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ని ఎంపీ, శాసనసభ్యులు అభినందించారు.జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ, విద్య, వైద్యం, ఆరోగ్యం, జాతీయ రహదారుల విభాగం, రోడ్ల భవనాలు, తదితర శాఖల ద్వారా జిల్లాలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల పురోగతి ని క్షుణ్ణంగా ఎంపీ సమీక్షించారు. కేంద్రం పరిధిలోని పలు శాఖల పనితీరుపై చర్చించారు. కొత్తగా చేపట్టాల్సిన పనులపై దిశా నిర్దేశం చేశారు. అనంతరం ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై నిరంతర పర్యవేక్షణ చేయాలని అన్నారు.జిల్లాలో సాధారణ ప్రసవాలు జరగాలని.. గ్రామాలలో మహిళా గర్భధారణ జరిగినప్పటి నుండి ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు పర్యవేక్షణ చేయాలన్నారు.సాధారణ ప్రసవాలను పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లా యంత్రాంగం కృషి తో నేడు అన్ని అంశాల్లో కేంద్ర, రాష్ట్ర స్థాయి లో దూసుకు పోతోందన్నారు.నిరుపేద లకు ప్రభుత్వం అందిస్తున్న అన్ని సంక్షేమ పథకాల ఫలాలు ప్రతీ గడప కి అందేలా అన్ని శాఖ ల అధికారులు నిరంతరం కృషి చేయాలన్నారు.స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి మాట్లాడుతూజిల్లాలో జాతీయ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేసే దిశగా చర్యలు తీసుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తగ్గించిన ఉపాధి హామీ పని దినాలుపెంచే విధంగా కేంద్రానికి విజ్ఞప్తి చేయాలని సూచించారు.అలాగే మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా మండలానికి ఒక సోలార్ ప్లాంట్ జిల్లాలోని 12మండలాలలో ఏర్పాటు చేయాలని తెలిపారు.జిల్లాలోని ప్రతీ గ్రామంలో స్వయం సహాయక సంఘాలలోని కనీసం ఒక్కరికి రెండు గేదెలు లేదా నాలుగు ఆవులు పంపిణి చేయాలని దీని ద్వారా పాల ఉత్పత్తి పెరుగుతుందని అన్నారు. జనగామ జిల్లా పాల ఉత్పత్తికి అనువైన వాతావరణం ఉంటుందని తెలిపారు. మండల సమాఖ్యల ద్వారా పిండి వంటల కేంద్రాలను ప్రారంభించాలని సూచించారు. మహిళలకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్ని అన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ జిల్లాలో విద్యాశాఖను బలోపేతం చేసేందుకు చేపట్టిన వివిధ కార్యక్రమాలను వివరించారు. దిక్సూచి అనే కార్యక్రమాన్ని చేపట్టి.. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామన్నారు.కేవలం విద్యలోనే కాక.. క్రీడల్లో, సాంకేతిక పరిజ్ఞానం భవిష్యత్ లో వారి కేరిర్ కి అవసరమయ్యే ప్రధాన అంశాల్లో ప్రతిరోజు దిక్సూచి అనే పిరియడ్ ద్వారా వారికి శిక్షణనుఅందిస్తున్నామన్నారు.స్పోకెన్ ఇంగ్లీష్ లో మెలుకువల పైన నెల రోజుల పాటు టీచర్ లకు ఆన్లైన్ లో శిక్షణ ఇప్పిస్తున్నామని కలెక్టర్ వెల్లడించారు.విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకై, హెల్త్ కార్డులను అందించి, స్పెషల్ డ్రైవ్ ద్వారా మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి అన్ని టెస్టుల నిర్వహించి విద్యార్థుల ఆరోగ్యం పై వారి తల్లిదండ్రులకు ఒక భరోసా ఇస్తున్నామన్నారు.ఈసారి పదవ తరగతి పరీక్షల ఫలితాల్లో రాష్ట్ర స్థాయి లో జిల్లాను మొదటి స్థానం లో నిలబెట్టేందుకు ప్రత్యేక కార్యచరణతో ముందుకెళ్తున్నామన్నారు.ఈ సమావేశం లో డి ఆర్డీవో వసంత, దిశా కమిటీ సభ్యులు మాధవి, బక్క శ్రీను, వివిధ శాఖ లకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# బీసీలను నిట్ట నిలువునా ముంచిన కాంగ్రెస్

**కామారెడ్డి డిక్లరేషన్, బీసీలకు 42% రిజర్వేషన్ ప్రకటించకుండా బీసీలను నయవంచన చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం**

**రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు ఓటు వేయవద్దు**

**జనగామ జిల్లా కేంద్రంలో టిఆర్పి జెండా ఆవిష్కరణ బీసీల ఆత్మగౌరానికి తొలి జెండా టిఆర్పి పార్టీ**

**తెలంగాణ రాజ్యాధికారి పార్టీ అధినేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పిలుపు**



టిఆర్పి జెండాను ఎగురావేస్తున్న తీన్మార్ మల్లన్న

జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 25 (నమస్తే ఉదయం): తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయకుండానే సర్పంచ్ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేసి బీసీలను నిట్ట నిలువునా కాంగ్రెస్ పార్టీ ముంచిందని తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. మంగళవారం జనగామ జిల్లా కేంద్రంలోని కళ్లెం రోడ్ కమాన్ వద్ద టిఆర్పి జనగామ జిల్లా అధ్యక్షురాలు చెరుకూరి మౌనిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జనగామ అంబేద్కర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ బీసీల ఆత్మగౌరవ పార్టీ తొలి జెండాను ఆవిష్కరించడం శుభ పరిణామం అన్నారు బీసీల కోసం న్యాయమైన పోరాటం బీసీల కోసం పాటుపడే ఏకైక పార్టీ టిఆర్పి అని ఈ సందర్భంగా కొనియాడారు. బీసీల రిజర్వేషన్ పై కామారెడ్డిలో ఇచ్చిన హామీని అమలు చేయకుండా దాటవేస్తూ ఢిల్లీలో, గల్లీలో బీసీల కోసమే మేము పోరాడుతున్నామని కల్లబొల్లి మాటలు చెప్పి కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేసిందన్నారు. బీసీల హక్కుల సాధన కోసమే తెలంగాణ రాజ్యాధికారి పార్టీ ఆవిర్భవించిందన్నారు. రాబోయే సర్పంచ్ ఎన్నికలతో పాటు ఎంపిటీసీ, జెడ్పీటీసీ, మున్సిపల్, కార్పొరేషన్ తదితర ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి, బిజెపి పార్టీకి, బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు ఓటు వేయవద్దని పిలుపునిచ్చారు. బీసీ ప్రజల హక్కుల కోసం పోరాడకుండా బీసీల మధ్య చిచ్చు పెడుతూ రాష్ట్ర అధికార కాంగ్రెస్ పార్టీ, కేంద్ర అధికార బిజెపి పార్టీ, రాష్ట్ర ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ తమ పబ్బం గడుపుకుంటుంన్నాయని మండిపడ్డారు. ఆనాటి నుండి ఈనాటి వరకు పాలన చేసిన అన్ని పార్టీలు బీసీలను మోసం చేశాయని గుర్తు చేశారు. గత పాలకుల మోసాలను బీసీ ప్రజలు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారని రాబోయే ఎన్నికలలో తమ ఓటుతో తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిఆర్పి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదం రజని కుమార్, సుదగాని హరీష్ గౌడ్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు పల్లబోయిన అశోక్ కుమార్, ఉపాధ్యక్షుడు ఇట్టబోయిన నరేష్ బాబు, ప్రధాన కార్యదర్శి ఊదరి సతీష్ ముదిరాజ్, జిల్లా కార్యదర్శి చిర్ర వీరస్వామి, పట్టణ అధ్యక్షుడు గడ్డం కృష్ణ, జిల్లా యూత్ అధ్యక్షుడు మంద దిలీప్, సోషల్ మీడియా జిల్లా అధ్యక్షుడు కాసోజు బ్రహ్మచారి, నాయకులు సూపర్ సంతోష్, సిరాజ్, సాయి కుమార్, విష్ణు, శాడ నరేష్, భారీ సంఖ్యలో మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మూడు విడతలుగా జనగామ జిల్లాలో సర్పంచ్ ఎన్నికల నిర్వహణ

**2025 డిసెంబర్ 11, 14, 17 తేదీలలో**

**జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**



జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 25 (నమస్తే ఉదయం) : తెలంగాణ రాష్ట్రంలో సర్పంచ్ ఎన్నికల నోటిఫికేషన్ను తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఐ.రాణి కౌముదిని మంగళవారం సాయంత్రం విడుదల చేసినట్లు జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. ఈ నేపథ్యంలో జనగామ జిల్లాలోని జనగామ, స్టేషన్ ఘనపూర్ రెవిన్యూ డివిజన్ల పరదిలోని 280 గ్రామ పంచాయతీ సర్పంచ్ స్థానాలకు, 2534 వార్డు సభ్యుల స్థానాలకు మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు జనగామ జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. 2025 డిసెంబర్ 11వ తేదీన మొదటి విడతలో జరిగే ఎన్నికల్లో జనగామ, స్టేషన్ ఘనపూర్ రెవిన్యూ డివిజన్ల పరిధిలోని 5 మండలాలు చిల్పూర్, స్టేషన్ ఘనపూర్, రఘునాథపల్లి, జాఫర్ గడ్, లింగాల ఘనపూర్ మండలా లోని 110 గ్రామ పంచాయతీ సర్పంచ్ స్థానాలకు,1024 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. 2015 డిసెంబర్ 14వ తేదీన రెండవ విడతగా జనగామ, రెవిన్యూ డివిజన్ పరిధిలోని 4 మండలాలు జనగామ, నర్మెట, తరిగొప్పుల, బచ్చన్నపేట మండలాలలోని 79 గ్రామ పంచాయతీ సర్పంచ్ స్థానాలకు, 710 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు జరుగు తాయని తెలిపారు. 2025 డిసెంబర్ 17వ తేదీన మూడో విడతలో జనగామ, స్టేషన్ ఘనపూర్ రెవిన్యూ డివిజన్ పరిధిలోని 3 మండలాలకు దేవరుప్పుల, పాలకుర్తి, కొడకండ్ల మండలాలలోని 91 గ్రామ పంచాయతీ సర్పంచ్ స్థానాలకు, 800 వార్డు సభ్యుల స్థానాలకు జరిగే ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు, ఎలాంటి అవాంతరాలు లేకుండా పకడ్బందీగా ఎన్నికల నిర్వహిస్తామని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు.

# సిఎస్సి సంస్థ హెల్త్ టెస్టులను రద్దు చేయాలి

**ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇచ్చిన అనుమతులను ఉపసంహరించుకోవాలి**

**కార్మిక సంఘాల డిమాండ్**



గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 25(నమస్తే ఉదయం) కార్మికులకు ఎటువంటి ఉపయోగం లేని సిఎస్సి సంస్థ హెల్త్ టెస్టులను రద్దు చేయాలని, భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు స్కీములను ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇచ్చిన అనుమతులను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి వివి నరసింహ ఐఎఫ్ టియు జిల్లా కార్యదర్శి జమ్మిచెడు కార్తీక్ డిమాండ్ చేశారు.ఆల్ ట్రేడ్ యూనియన్స్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎస్సి సంస్థ హెల్త్ టెస్టుల పేరుతో కార్మికులకు అవసరం లేకున్నా హెల్త్ టెస్ట్ లు చేస్తున్నదని,టెస్టులు చేయించుకోకపోతే లేబర్ కార్డు తొలగిస్తామని కార్మికులను బెదిరిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా ఏడు కేంద్రాలను ఏర్పాటు చేసుకొని హెల్త్ టెస్టులు చేస్తున్నారని దీని ద్వారా ప్రైవేట్ కంపెనీలకు ఒక కార్మికునికి టెస్ట్ చేస్తే 3250 రూపాయలు వెల్ఫేర్ బోర్డు నిధులను అప్పనంగా ఇస్తున్నారని విమర్శించారు. ఇప్పటివరకు 500 కోట్ల రూపాయల కార్మికుల నిధులను ప్రైవేటు సంస్థలకు అప్పచెప్పారని విమర్శించారు. ఫలితాలు వచ్చిన తర్వాత ఎటువంటి మందులు ఇవ్వడం లేదని,అటువంటప్పుడు టెస్టులు ఎందుకు చేయాలని ప్రశ్నించారు. ఈ విధంగా ప్రభుత్వము కార్మికుల సంక్షేమానికి ఒక్క రూపాయి ఇవ్వకున్నా,సెస్సు ద్వారా కార్మిక సంక్షేమానికి చేరిన నిధులను సైతం అక్రమ మార్గాలలో ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తున్నదని విమర్శించారు.తెలంగాణ భవన , ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు స్కీంలను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించడాన్ని కార్మిక వర్గం వ్యతిరేకించాలని కోరారు. ఇన్సూరెన్స్ కంపెనీలకు ప్రభుత్వం ఇచ్చిన అనుమతిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డు ద్వారా కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేశారు. అక్రమంగా వెల్ఫేర్ బోర్డు నిధులను ప్రవేట్ బీమా కంపెనీలకు అప్పగించిన అవినీతి అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 1996 కేంద్ర కార్మిక చట్టం ప్రకారం 60 సంవత్సరాల పైబడిన కార్మికులకు పెన్షన్, పిల్లల చదువులకు స్కాలర్షిప్స్, గృహ వసతి,అడ్డాలలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.వెల్ఫేర్ బోర్డు పెండింగ్ క్లెయిమ్స్ కు వెంటనే నిధులు విడుదల చేయాలని,నిధుల దుర్వినియోగంపై సమగ్ర విచారణ జరిపించాలని, వెల్ఫేర్ బోర్డు అడ్వైజర్ కమిటీని వెంటనే నియమించి,బోర్డు నిధులు కార్మికుల సంక్షేమం కోసమే ఖర్చు చేయాలని లేని పక్షంలో అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దీర్ఘకాల ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఉపేర్ నరసింహ, నాయకులు కోళ్ల ఆంజనేయులు,సీతారాం,శ్రీనివాస్ బైనీ జమ్మన్న, మల్లె పువ్వు జమ్మన్న తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన తాండాలలో మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ



బిజినపల్లి, నవంబర్ 25(నమస్తే ఉదయం) బిజినపల్లి మండల పరిధిలోని చిన్న పీరు తండా, ఉడుగుల కుంట తాండలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేస్తున్న నాణ్యమైన ఇందిరమ్మ చీరలను మంగళవారం నాడు పంచాయతీ కార్యదర్శి చిన్నయ్య,వి.ఓ.ఏ.జంప్సాల్య గిరిజన మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. స్థానిక శాసనసభ్యులు. కూచుకుళ్ల డాక్టర్ రాజేష్ రెడ్డి చొరవతోనే గిరిజన తండాలోని మహిళా సంఘాల సభ్యులకు మరియు ఇంటింటిలో అర్హులైన మహిళలందరికీ నాణ్యమైన ఇందిరమ్మ చీరలను త్వరతగతిన పంపిణీ జరుగుతుందని మండల నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో బిజినపల్లి మండల నాయకులు మడావత్ గోవింద్, మాజీ సర్పంచ్ చందులాల్, మూడవత్ సాలెమ్మ , మునీందర్,రాంచందర్, కృష్ణ ప్రసాద్, శ్రీను, దీపక్, దుధ్యా, బాలు , సొమ్లు ,సేవియా మంగీలాల్ ప్రశాంత్ మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఆశ వర్కర్లకు చీరలు పంపిణి చేసిన డాక్టర్ చంద్రకళ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( అల్వాల్) నవంబర్ 25 ( నమస్తే ఉదయం )అల్వాల్ సర్కిల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశ వర్కర్లకు చీరలు పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతులుగా జిల్లా ఎన్సీడీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ చంద్రకళ పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం అందించిన చీరలను పంపిణీ చేశారు. అనంతరం ఆమె ఎన్ సి డి తదితర వైద్య సర్వీసులు రోగుల రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్యుల విధి నిర్వహణ క్రమశిక్షణతో పాటు సమయ పాలన తో విధులు నిర్వహించి ప్రజలకు నమ్మకమైన సేవలు అందించాలని వైద్య సిబ్బందికి ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ ప్రేమ అద్రిత, డాక్టర్ అనఘ్, డాక్టర్ శైలజ, ఆశా వర్కర్లు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి టౌన్ ప్లానింగ్ అధికారి వెంకట రమణపై తక్షణమే విచారణ జరపాలి

**విజిలెన్స్ అధికారులు, అవినీతి నిరోధక శాఖ అధికారులు దీనిపై దృష్టి సారించాలి... బీజేపీ యువనేత సాయిరాం గౌడ్**



కూకట్పల్లి,నవంబర్ 25 (నమస్తే ఉదయం) ఇటీవల కాలంలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న టౌన్ ప్లానింగ్ అధికారి వెంకట రమణ అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తూ ఫిర్యాదులను బేఖాతరు చేస్తున్నాడు. అదే విధంగా అక్రమ నిర్మాణదారులకు అండగా ఉంటూ అక్రమార్జనకు పాల్పడుతున్నట్టు పలు వార్తా కథనాలు కూడా వస్తూ ఉండటం కూడా గమనార్హం. కావున అవినీతి నిరోధక శాఖ, జిహెచ్ఎంసి విజిలెన్స్ అధికారులు, జోనల్ కమిషనర్ తనపై చట్టపరమైన విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని బీజేపీ యువనేత రాగిరి సాయిరాం గౌడ్ డిమాండ్ చేశారు.



## కమ్యూనిటీ హాల్‌లో నూతన కాన్ఫరెన్స్ రూమ్‌ను ప్రారంభించిన పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ

కూకట్ పల్లి, నవంబర్ 25 (నమస్తే ఉదయం) శేరిలింగంపల్లి నియోజకవర్గం, హైదర్ నగర్ డివిజన్ శాతవాహన కాలనీ లో గల కమ్యూనిటీ హల్ లో నూతనంగా ఏర్పాటు చేసిన కాన్ఫరెన్స్ రూమ్ ను కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు, దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి శేరిలింగం పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంటి శాతవాహన కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ప్రెసిడెంట్ రత్న ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ బాబు రావు ,జనరల్ సెక్రటరీ యాదిరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీలు వెంకట్ రావు, రామనాథం, హెచ్ఎంటి శాతవాహన నగర్ హౌస్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షులు రామకోటేశ్వర రావు, జనరల్ సెక్రటరీ ప్రమీల, ట్రెజరర్ విజయ లక్ష్మి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



కాటేదాన్ పారిశ్రామిక వాడలో నిర్మించిన బహుళ అంతస్తు నిర్మాణాలు

## పారిశ్రామిక వాడలో బహుళ అంతస్తు నిర్మాణాలా?

బుద్వేల్, నవంబరు 25 (నమస్తే ఉదయం): కాటేదాన్ పారిశ్రామిక వాడ చిన్న మధ్య తరహా పరిశ్రమలకు నిలయం. 1980 సంవత్సరంలో కాటేదాన్ పారిశ్రామిక వాడ ఏర్పాటు అయ్యింది. 1200 పరిశ్రమలు ఇక్కడ అప్పట్లో స్థాపించారు. ప్రభుత్వం చిన్న మధ్య తరహా పరిశ్రమలను ఏర్పాటు చేసుకోవడానికి అవకాశాలు కల్పించారు. నేడు కాటేదాన్ ప్రాంతంలో పరిశ్రమల స్థానంలో బహుళ అంతస్తు నిర్మాణాలు వెలిశాయి. నిబంధనలకు పాతర వేసి నిర్మాణాలు చేపడుతున్నారు. దీనిపై స్పందించాల్సిన కాటేదాన్ పారిశ్రామిక మున్సిపాలిటీ అధికారులు పట్టించుకోవడం లేదు. నోటీసులు ఇచ్చామని చెప్పి చేతులెత్తేస్తున్నారు. ఇదే కొనసాగితే కాటేదాన్ లో పరిశ్రమల స్థానంలో బహుళ అంతస్తు నిర్మాణాలు ఏర్పడుతాయి. చిన్న మధ్య తరహా పరిశ్రమలను ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వం రాయితీ తో ఇచ్చిన స్థలంలో బహుళ అంతస్తు నిర్మాణాలు చేపట్టడం సరైంది కాదు. దీనిపై ప్రభుత్వం దృష్టి సారించాలి. పరిశ్రమల షెడ్లు స్థానంలో బహుళ అంతస్తు నిర్మాణాలు చేపట్టిన వారిపై చర్యలు తీసుకోవాలి.

**నోటీసులు ఇచ్చాం : కాటేదాన్ పారిశ్రామిక మున్సిపాలిటీ కమిషనర్ అనురాధ**

కాటేదాన్ పారిశ్రామిక వాడ లో బహుళ అంతస్తు భవనాలు నిర్మించ వద్దు. నేను కమిషనర్ గా బాధ్యతలు చేపట్టాక కాటేదాన్ ప్రాంతంలో నిర్మించిన రెండు భవనాలకు నోటీసులు ఇచ్చాం. తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ అధికారులు చర్యలు తీసుకోవాలి

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733